తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం   సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి

శనివారం
04 ఏప్రిల్ 2026

పేజీలు : 8




Follow :



## కామేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో

# సిబ్బంది కొరత


- ❍ పాలు సమస్యల పట్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలు - పట్టించుకోని జిల్లా యంత్రాంగం
- ❍ సకాలంలో అందని సర్టిఫికెట్లు కార్యాలయంలో సిబ్బంది కొరతతో
- ❍ జిల్లాకు ముగ్గురు రాష్ట్ర మంత్రులు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లను మండల ప్రజలు ప్రతినిధులు
- ❍ తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

**కామేపల్లి,ఏప్రిల్ 3 (జనంసాక్షి):** కామేపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. దీంతో మండలం లోని వివిధ గ్రామాల నుంచి పనులపై వచ్చే ప్రజలకు పనులు జరుగక తీవ్ర ఇబ్బందులు. పడుతూ ఉన్నారు గత నాలుగు నెలల నుంచి రెవిన్యూ సర్కిల్ రెండుగా ఉండగా వన్ సర్కిల్ ఆర్ ఐ రావలసి ఉండగా ఉన్న ఒక్క ఆర్ ఐ సకాలంలో రావడం లేదనే విమర్శ ఉంది. జూనియర్ అసిస్టెంట్ చర్ల మండలానికి కి బదిలీపై వెళ్లి సుమారు మూడు నెలలు కావస్తున్నా ఆయన స్థానంలో ఎవరినీ నియ మించలేదు. కంప్యూటర్ ఆపరేటర్ రఘునాథపాలెం మండలానికి బదిలీ అయిన వారి స్థానంలో ఎవరిని నియమించలేదు, పలు పంచాయతీ లకు జిపిఓల కొరత వేధిస్తోంది. మండలంలో 12 మంది సర్వేయర్లకు గాను ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు.

మిగతా 2లో

# దారి ఇలా.. వెళ్ళేది ఎలా..

- ❍ సొంత నియోజకవర్గంలోనే మంత్రి కోమటిరెడ్డికి రోడ్ల సెగ
- ❍ ఆర్అండ్‌బీ మంత్రి ఇలాకాలోనే మృత్యుకూపాల్లాంటి గుంతలు
- ❍ మాడుగులపల్లి 200 మీటర్ల దారిలో నరకప్రాయ ప్రయాణం
- ❍ పల్టీ కొట్టే ప్రమాదంలో వడ్ల ట్రాక్టర్లు ప్రాణాలు అరచేతిలో రైతులు
- ❍ పత్రికల్లో వార్తలు వచ్చినా కదలని యంత్రాంగంపై ప్రజల ఆగ్రహం




**మాడుగులపల్లి, ఏప్రిల్ 3 (జనం సాక్షి):** రాష్ట్రమంతా అద్దం లాంటి రోడ్లు వేస్తాం అని చెబుతున్న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత నియోజకవర్గం నల్గొండలోనే రహదారుల పరిస్థితి దీపం కింద చీకటి ని తలపిస్తోంది మాడుగుల పల్లి మండల కేంద్రం నుండి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం మృత్యుపాశంలా మారింది ముఖ్యంగా మండల కేంద్రం నుండి చెరువుపల్లి, దాచారం, నారాయణ పురం, కన్నెకల్లు, కేశవపురం, నారాయణపురం, గ్యారకుంట పాలెం, గ్రామాలకు వెళ్లే దారిలో కేవలం 200 మీటర్ల మేర రోడ్డు పూర్తిగా ధ్వంసమై అడుగడుగునా లోతైన గుంతలతో దర్శనమిస్తోంది

**మంత్రి ఇలాకాలో ఇదేం నిర్లక్ష్యం?**

సొంత నియోజకవర్గ నాయకుడే రాష్ట్ర రోడ్ల శాఖకు మంత్రిగా ఉన్నప్పటికీ, ఈ 200 మీటర్ల రోడ్డు సమస్య ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి గతంలో ఈ రోడ్డు దుస్థితిపై అనేకసార్లు పత్రికల్లో కథనాలు వచ్చినా, అధికారులు గానీ, స్థానిక ప్రజా ప్రతినిధులు గానీ కనీసం చలనం చూపకపోవడం గమనార్హం నిత్యం అధికారులు, నాయకులు ఇదే దారిలో ప్రయాణిస్తున్నా సామాన్య ప్రజల కష్టాలు వారికి కనిపించడం లేదా?

మిగతా 2లో



## ట్రాక్టర్లు బైపాస్ రోడ్డు ద్వారానే వెళ్లాలి

### ట్రాఫిక్ మళ్లింపుపై నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ ఆదేశం

**నేరేడుచర్ల( జనంసాక్షి) :** నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపారు.శుక్రవారం రైతులు, ట్రాక్టర్ డ్రైవర్లు ఈ విషయాన్ని గమనించి జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్లపై మైకులు ఏర్పాటు చేయడం వల్ల డ్రైవర్ల దృష్టి మరలిపోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఎస్ఐ హెచ్చరించారు. భద్రతను దృష్టిలో ఉంచుకుని అలాంటి చర్యలను నివారించాలని, హుజూర్‌నగర్, గరిడేపల్లి, పొనుగోడు ప్రాంతాల నుంచి వచ్చే ట్రాక్టర్లు శివాలయం బైపాస్ రోడ్డును ఉపయోగించి, గంగమ్మ తల్లి ఎదురు హోసన్న మందిర్ బైపాస్ ద్వారా నేరేడుచర్ల టౌన్‌ను దాటాలని పోలీసులు సూచించారు. రైతులు, ట్రాక్టర్ డ్రైవర్లలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ట్రాక్టర్ ట్రాలీలకు రేడియం స్టిక్కర్లు అతికించడం జరిగింది.రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి, నియమాలను పాటించాలని ఎస్ఐ రవీందర్ విజ్ఞప్తి చేశారు.

## లక్ష్యంతో కూడిన విద్య విజయానికి తొలిమెట్టు

- అలరించిన పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు
- సాయి గాయత్రి విద్యాలయ 6వ వార్షికోత్సవ వేడుకలు?

**మునగాల, ఏప్రిల్ 3(జనంసాక్షి):** లక్ష్యంతో కూడిన విద్య విజయానికి తొలిమెట్టుగా నిలుస్తుందని కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, సాయి గాయత్రి విద్యాలయ చైర్మన్ అర్వపల్లి శంకర్ అన్నారు. గురువారం రాత్రి మండల కేంద్రంలో సాయి గాయత్రి విద్యాల యనందు నిర్వహించిన 6వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించేందుకు తరగతి గదిలో ఉపాధ్యా యులు, ఇంటివద్ద తల్లిదండ్రులు కృషి చేయాలని, తద్వారా విద్యార్థుల మానసిక స్థితిగతుల్లో మంచి పురోగతి ఉంటుందన్నారు. ప్రస్తుత సమాజంలో ఏఐ టెక్నాలజీ విస్తృతంగా ప్రాచుర్యంలో ఉందని పాఠశాల దశ నుండే విద్యార్థులు సాంకేతికత కలిగిన ఏఐ టెక్నాలజీని అందిపుచ్చుకునేందుకు కష్టపడాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు స్మార్ట్ ఫోన్లో వాడకాన్ని మంచి పనుల కంటే చెడు పనులకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారని, కావున తల్లి దండ్రులు స్మార్ట్ ఫోన్లో వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వాటిని వీలైనంతవరకు నివారించేం దుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఒక మారుమూల మునగాల మండల కేంద్రంలో గత6 సంవత్సరాల క్రితం ప్రశాంతమైన ప్రకృతి వాతావరణంలో కార్పొరేట్ స్థాయిలో సాయి గాయత్రి విద్యాలయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను స్థాపించ మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠశాలను తీర్చిదిద్ది మండలంలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు చక్కటి ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సాయి గాయత్రి విద్యాలయ చైర్మన్ అర్వపల్లి ఉషారాణి, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, మునగాల పిఎసిఎస్ మాజీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మునగాల ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి ఓరిగంటి రవి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై





మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించగా అతిథుల ఉపన్యాసం అనంతరం పాఠశాలలో విద్య నిభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు వివిధ పాటలకు చేసిన డ్యాన్సులు వివిధ నృత్య శాస్త్రీయ, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సాయి గాయత్రీ విద్యాలయ ఉపాధ్యా యినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

**వలిగొండ, ఏప్రిల్ 3 (జనం సాక్షి)**

దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా కురుమ సంఘం నాయకులు, బీసీ సంఘాల నాయకులు కలిసి మండల కేంద్రం లోని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దొడ్డి కొముర య్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రేగు బీరప్ప , ఈతప రాములు, ఈతప నరసింహా, ఎమ్మె మల్లేష్ ,కంకల కిష్టయ్య,బీసీనాయకులు సాయిని యాదగిరి, రామచంద్రు. మల్గ నాగులు, కొక్కల శ్రీనివాస్, మోటె సత్యనారాయణ,రేగు శ్రీధర్, ఉలిపే పాండు, రేగు మల్లికార్జున్, కౌడె కృష్ణ, ఎమ్మెలింగస్వామి,మల్గ నరేష్, ఈతప నరేశ్, కౌడె నరేష్,మోటే సాయి, ఉలిపే లోకేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

**బీబీనగర్ మాజీ యం.పి.పి యర్కల సుధాకర్ గౌడ్**


**బీబీనగర్ (జనంసాక్షి)**

దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని బీబీనగర్ మాజీ యం.పి.పి యర్కల సుధాకర్ గౌడ్ అన్నారు. బీబీ నగర్ మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 99వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఆయన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ రైతు సమన్వయకర్త బొక్క జైపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి , మంచాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్యను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

తెలంగాణ సాయుధ పోరాటయోధులు దొడ్డి కొమురయ్యను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో బీసీ వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం లో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.ఆయన ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకమని అన్నారు.బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహులు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ రాష్ట్రం జనగాం జిల్లా దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో సాధారణ గొర్రెల పెంపకందార్ల కుటుంబం లో జన్మించారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారం భమవ్వడానికి భూమి కోసం భుక్తి కోసం విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమని అన్నారు.అనంతరం వివిధ సంఘాల నాయకులు దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో డిటిడిఓ శంకర్ వివిధ సంఘాల నాయకులు జి.సత్యనారాయణ, డాక్టర్ రామ్మూర్తి, చిన్న శ్రీ రాములు, వి.సత్యనారాయణ, హుస్సేన్, రాజయ్య, లింగయ్య, పి.గామయ్య, నాయకులు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కామేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత

వీరు కూడా ప్రజలకు అందుబాటులో ఉండరనే చర్చ నడు స్తోంది.ఇక,ఆర్ఐ పోస్టులు, జూనియర్ అసిస్టెంట్,టైపిస్ట్ కంప్యూటర్ ఆపరేటర్ భూభారతి ఆపరేటర్ ఖాళీలు ఉన్నాయి. వారి స్థానాల లో ఎవరినీ భర్తీ చేయ లేదు.ఇక మండలంలో , గరిడేపల్లి.లాల్య తండా జగన్నాధపురం నుంచి,కామేపల్లి తహసీల్దార్ కార్యాల యానికి రావాలంటే సుమారు 40 కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాల్సి ఉంటుంది.అంటే రాను,పోను 80 కిలోమీటర్లు ప్రయాణం ఉంటుంది. ఇంత ప్రయాసపడి కార్యాలయానికి వస్తే, ఆర్ఐ,ఇతర సిబ్బంది అందు బాటులో లేరని చెబుతుండడంతో వివిధ పనులపై వచ్చిన మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు వికలాంగులు పింఛన్ కొరకు. ఎస్సీ కార్పొరేషన్ లోన్ కొరకు కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయానికి వస్తే ఆర్ ఐ,టైపిస్ట్ అందుబాటులో లేరని, కార్పొరేషన్ లోన్ లు ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగిస్తే ఏమి తెలియక ఇబ్బందు లు పడుతున్నామని మండల ప్రజలు వాపోతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత కారణంగా మండలంలోని రెండు లోయల్లోని ప్రజలు, రైతులు చెప్పులు అరిగేలా తిరిగినా పనులు కాకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక అవస్థలు పడుతు న్నారు. ఇప్పటికైనా , కామేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రెగ్యులర్ సిబ్బందిని నియమించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. లేనియెడల జిల్లాకు చెందిన ముగ్గురు రాష్ట్ర మంత్రులు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేటట్టు మండల ప్రజాప్రతినిధులు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేనియెడల ప్రజలను ఏకం చేసి కార్యాలయం ముందు ధర్నా చేస్తామని ప్రతిపక్ష నాయకులు కుల సంఘ నాయకులు ప్రజా సంఘాలు వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని వారు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య

**నేరేడుచర్ల ( జనంసాక్షి) :**




ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో నేలకొరిగిన తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ వాటి నిజాం నవాబు యొక్క స్వార్థం వల్ల తెలంగాణ రాష్ట్రానికి స్వాతంత్రం రాకపోవడంతో ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన సాయుధ పోరాటంలో నేలకొరిగి తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ఘన చరిత్ర దొడ్డి కొమరయ్యది అని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న ,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, బీసీ హక్కుల సాధన సమితి పట్టణ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కడమంచి సైదులు, యర్రమాద శేఖర్, రమేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీకి పురుడు పోసిన డాక్టర్ వినయ్ కుమార్ - తల్లి బిడ్డలు క్షేమం

**మునగాల, ఏప్రిల్ 3(జనంసాక్షి):**



మండల పరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణి స్త్రీకి డాక్టర్ వినయ్ కుమార్ పురుడుబోశారు. శుక్రవారం మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన వెంపటి వీరబాబు కుమార్తె లక్ష్మీ భవానీకి ఆకస్మికంగా పురిటి నొప్పులు రాగా, గ్రామ ఏఎన్ఎం నర్సమ్మను సంప్రదించగా వెంటనే వారు డాక్టర్ కు విషయాన్ని వివరించగా.... హాస్పటల్ సిబ్బంది డెలివరీకి ఏర్పాటు చేసిన అనంతరం డాక్టర్ వినయ్ నార్మల్ డెలివరీ చేశారు. తల్లి బిడ్డ క్షేమంగానే ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. మండల గర్భిణీ స్త్రీలు పిహెచ్సిలోనే డెలివరీ చేయించుకోవాలని సూచించారు. ఇది తెలియక కొంతమంది పెద్ద ఆసుపత్రులకు వెళ్లి ఏవో మాయ మాటలు చెప్పగానే పెద్ద ఆపరేషన్ కు వేలకు వేలు డబ్బులు ఖర్చు పెట్టి ఆపరేషన్ చేయించుకుంటు న్నారన్నారు. ఇది గమనించి అందరూ ప్రభుత్వ దావాఖానాలలోనే డెలివరీలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాడువాయి పల్లె దావఖానా డాక్టర్ వైష్ణవి, నర్సింగ్ ఆఫీసర్ సునీత, ఏఎన్ఎంలు నాగమణి, పద్మ, నరసమ్మ, ఆశ, భాగ్యలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## దారి ఇలా.. వెళ్ళేది ఎలా..

అని గ్రామస్తులు సూటిగా ప్రశ్నిస్తున్నారు వడ్ల ట్రాక్టర్ల ప్రాణసంకట ప్రయాణం ప్రస్తుతం వడ్ల కొనుగోళ్ల సీజన్ కావడంతో ఈ దారిలో నిత్యం భారీ లోడుతో ట్రాక్టర్లు ప్రయాణిస్తున్నాయి ఒక్కొక్క గుంట అడుగు లోతు ఉండటంతో, ట్రాక్టర్లు అదుపు తప్పి ఎక్కడ పల్టీ కొడతాయోనని రైతులు, కూలీలు వణికిపోతున్నారు రక్తం ధారపోసి పండించిన పంటను అమ్ము కోవడానికి వెళ్తుంటే, ఈ గుంతల వల్ల ఎక్కడ ట్రాక్టర్ పల్టీ కొట్టి పంట మట్టిపాలవుతుందో, మా ప్రాణాలు పోతాయో తెలియడం లేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికైనా తన సొంత నియోజకవర్గంలోని ఈ ప్రధాన సమస్యపై దృష్టి సారించాలని, యుద్ధ ప్రాతిపదికన ఈ 200 మీటర్ల రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు వడ్ల సీజన్ పూర్తయ్యేలోపు ఈ సమస్యను పరిష్కరించకపోతే, బాధిత గ్రామ ప్రజలందరం కలిసి మంత్రి ఎదుట, భారీ ఎత్తున ఆందోళన చేపడతామని రైతులు ఆ గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**నేరేడుచర్ల (జనంసాక్షి ):**

మున్సిపాలిటీలో, మండలంలో పలు చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు.తెల్లవారు జామున నుంచి క్రైస్తవులు చర్చిలకు తరలివచ్చి ప్రార్థన నిర్వహించారు.మున్సిపాల్టీ పరిధిలో, ఎన్ఎస్పి క్యాంపు నుంచి రామాపురం, ఆర్.సి.యం చర్చ్, వరకు పుర విధులలో సిలువ మార్గాన్ని నిర్వహిస్తు ఏసు క్రీస్తు ఎదుర్కొన్న శ్రమలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఫాదర్ రెవ" రాజు ప్రసంగిస్తూ ఏసు ప్రభువు జీవితంలో మానవాళికి మార్గదర్శకమని పేర్కొన్నారు.ప్రేమ కరుణ, క్షమ సహనం, త్యాగం, వంటి మహత్తర విలువలను ఏసు ప్రభువు తన జీవితం ద్వారా ప్రపంచానికి, బోధించారని ,శత్రువులను కూడా ప్రేమించాలి,కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవాలి అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, వేముల ఫ్రాన్సిస్, కొదమగుండ్ల నాగరాజు, పోకబత్తిని శేఖర్,వేముల రాంబాబు, కొదమగుండ్ల బాలస్వామి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**పెన్ పహాడ్, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :**



మండల పరిధిలోని చీదెళ్ళ పెనుయేలు వర్షిప్ సెంటర్ లో గుడ్ ఫ్రైడే వేడుకలు పెనుయేలు సంస్థ వ్యవస్థాపకులు ఆర్చిబిషప్ డా జె. సుదర్శనం ఆదేశాల మేరకు శుక్రవారం తెల్లవారుజాము నుండి ఘనంగా నిర్వహించారు. చీదెళ్ళ గ్రామ పెనుయేలు సంఘం ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే గీతాలు, యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను సంఘంలోని సంఘపెద్దలు పరిమళ, మాణిక్యమ్మలు చదివి వినిపించారు. అనంతరం సంఘకాపరి బిషప్ జె జె సామ్యూల్ సన్ గుడ్ ఫ్రైడే సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో లాజర్, వీరాచారి, వెంకటయ్య, పౌలు, మార్తమ్మ, జానకమ్మ, పద్మ, కనకయ్య, హుస్సేన్, నాగమణి, నాగలక్ష్మి, నాగేంద్ర, సువార్తమ్మ, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

## సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి

**టేకులపల్లి, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** హైదరాబాద్‌లోని లకడికపూల్‌లో ఉన్న సింగరేణి భవన్‌లో, సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సింగరేణి చైర్మన్ ఉమేనేజింగ్ డైరెక్టర్ డా.బుద్ధ ప్రకాష్ జ్యోతి ఐఏఎస్ ని వారి కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి, గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించు కుని సింగరేణి సంస్థ పరిధిలోని 11 ఏరియాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఏరియాకు రూ.1,00,000/- చొప్పున నిధులను మంజూరు చేసినందుకు, సింగరేణి ఎస్టీ అసోసియే షన్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో సీఎండీకి హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.అదేవిధంగా ఈ సమావేశంలో చైర్మన్ దృష్టికి ఈ క్రింది సమస్యలను తీసుకెళ్లారు.సింగరేణి సంస్థలో కొన్ని డిజిగ్నేషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ సరైన విధంగా అమలు కావడం లేదని దాని మూలంగా గిరిజన ఉద్యో గులు చాలా నష్టపోతున్నారని వారికి తెలియజేశారు.సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లో (ఔఅచి )ఎన్ సి డబ్ల్యూ ఉద్యోగులకు సంబంధించిన దాదాపు 300 పైగా బ్యాక్‌లాగ్ పోస్టులను యాక్టింగ్ కల్పించి తదుపరి భర్తీ చేసి ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ఆఫీసర్ల ప్రమోషన్లలో క్లస్టర్, ఇంటర్-క్లస్టర్ ప్రమోషన్ల కారణంగా గిరిజన ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని పేర్కొంటూ, ఆ విధానాన్ని నిలిపి వేయాలని,అలాగే ఈ ప్రమోషన్స్ లలో కూడా రోస్టర్ రిజిస్టర్ బుక్‌ను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు.అలాగే, గిరిజన ఉద్యోగుల సమస్యలపై ప్రతి మూడు నెలలకు ఒకసారి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి, గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై సీఎండీ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారుల తో కలిసి త్వరలో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించాలని సీడీఎన్ జీఎం శ్రీనివాస్ కి ఆదేశించారు.ఇక, హైదరాబాద్‌లోని దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లో, జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ని, అలాగే జాతీయ షెడ్యూల్డ్ కాస్ట్ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ని కలిసి, సింగరేణిలో గతంలో వారి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని తెలియజేసి, గిరిజన ఉద్యోగుల ప్రస్తుత సమస్యలను వివరించారు. ఈ అంశాలపై త్వరలో రివ్యూ మీటింగ్ నిర్వహించాలని కోరగా, వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ పంతులు, వైస్ ప్రెసిడెంట్ ఆంగోత్ భాస్కర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య నాగేశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు గూగులోతు దశరథ్ , జాయింట్ సెక్రటరీ బి. సురేష్ , మణుగూరు ఏరియా సెక్రటరీ భూక్య కిషన్, కొత్తగూడెం ఏరియా







అడ్వైజర్ శంకర్ తదితర గిరిజన ఉద్యోగులు పాల్గొన్నారు.



## పాత లింగాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**కామేపల్లి,ఏప్రిల్ 3 (జనంసాక్షి):** కామేపల్లి మండల పరిధిలోని పాత లింగాల గ్రామంలో రేపు (శనివారం) మధ్యాహ్నం 3:00 గంటలకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఇల్లందు నియోజక వర్గం స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశం జరుగుతోంది.ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు పార్టీ ప్రజా ప్రతినిధులు అందరూ తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### ఇంటి పన్నుల వసూళ్లలో 'చండూరు' మున్సిపాలిటీ

## జిల్లాలోనే ప్రథమ స్థానం



**చండూరు, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నుల వసూళ్లలో చండూరు సరికొత్త రికార్డు సృష్టించింది. జిల్లా వ్యాప్తంగా జరిగిన పన్నుల వసూళ్లలో 81 శాతం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. మొత్తం లక్ష్యం: రూ. 1 కోటి,వసూలైన మొత్తం: రూ. 75 లక్షలు సాధించిన శాతం: 81% ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లేశం మాట్లాడుతూ.. అధికారుల నిరంతర కృషి, పట్టణ ప్రజల సకాల స్పందన వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. పన్నుల రూపంలో వసూలైన ఈ నిధులను పట్టణ మౌలిక సదుపాయాల కల్పనకు మరింత అభివృద్ధి పనులకు వెచ్చిస్తాం అని సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. వసూళ్లలో జిల్లాలోనే టాప్‌లో నిలవడంపై స్థానిక యంత్రాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.

## సీపీఎస్ ఉద్యోగుల డీఏ ఏరియర్స్ ఏకమొత్తంలో చెల్లించాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల డీఏ ఏరియర్స్ ఏక మొత్తంలో వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సీపీఎస్ రద్దుకు ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సంఘ సభ్యత్వ నమోదును ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## మృతి చెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** స్నేహం అంటే పరస్పర నమ్మకం, ఆప్యాయత, గౌరవం, నిబద్ధతతో కూడిన ఒక మధురమైన బంధం, స్నేహం కులం మతం వయస్సుతో సంబంధం లేకుండా ఇష్టపూర్వకంగా ఏర్పడే అత్యంత నిశ్శబ్దమైన బలమైన అనుబంధం కష్టసుఖాలను పంచుకుంటూ ఎలాంటి దాపరికం లేకుండా మనసు విప్పి మాట్లాడే చివరి శ్వాస వరకు తోడుండే నమ్మకమైన భాగస్వామ్యమే నిజమైన స్నేహం అని తోటి స్నేహితులు అక్షరాలా నిరూపించారు. చనిపోయిన మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందించి గొప్ప మనసును చాటుకున్నారు. అతివేగం డ్రైవర్ నిర్లక్ష్యంతో ఫిబ్రవరి 24వ తేదీ షేక్ చాంద్ పాషా రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందాడు. మృతుడి కుటుంబం నిరుపేద కావడం దీనికి తోడు మూడేళ్ల చిన్నారి ఉండడంతో అందరినీ కలిచి వేసింది. కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-2009 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు గొప్ప మానవత్వంతో మృతి చెందిన తన మిత్రుడి కుటుంబానికి 35 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ సేవ చేయాలన్న సంకల్పాన్ని గొప్ప వరంగా భావిస్తున్నామన్నారు.ఆర్థిక సహాయం అందించిన వారిలో స్నేహితులు బోడ మహేష్, పంగ మల్లేష్, జక్కలి శంకర్, కొండమీది రామాంజనేయులు , షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుయేలు చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**గరిడేపల్లి, ఏప్రిల్ 3 (జనం సాక్షి):** మండలంలోని పెనుయేలు సంఘాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు పెనుయేలు సంస్థ వ్యవస్థాపకులు ఆర్చి బిషప్ డా జె సుదర్శనం ఆదేశాల మేరకు శుక్రవారం తెల్లవారుజాము నుండి ఘనంగా నిర్వహించారు. బిషప్ జె జె సామ్యూల్ సన్ ఆధ్వర్యంలో వెలిదండ పెనుయేలు వర్షిప్ సెంటర్ లో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే గీతాలు, యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను సంఘంలోని సంఘపెద్దలు చదివి వినిపించారు. అనంతరం ఆయా సంఘాలలో ఆ సంఘకాపరుల ద్వారా గుడ్ ఫ్రైడే సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు స్టీవెన్ పాల్, మోషే, పురుషోత్తం, ఫిలిప్, ఏలియా, సుదర్శన్, సుధాకర్, వీరస్వామి, కృష్ణయ్య, బాలాజీ, సైదులు, ఎలీషా, రూతమ్మ, స్వరూప, నాగమణి, మాణిక్యమ్మ, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు..

స్వామివారి ఆశీస్సులు పొందిన అలివేలమ్మ, పుష్పలత

### సిరసనగండ్ల రామచంద్రుని దర్శించుకున్న

## బిఆర్ఎస్ నేత పాశం గోపాల్ రెడ్డి

**గుర్రంపోడు, ఏప్రిల్ 03 (జనంసాక్షి):** మండల పరిధిలోని చారిత్రక పుణ్యక్షేత్రం సిరసనగండ్ల సీతారామచంద్ర స్వామి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం జాతర సందర్భంగా ఆలయంలో వెలసిన కోదండ రాముడు, సీతమ్మ తల్లి మరియు లక్ష్మణ స్వామివార్లను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి దర్శించుకున్నారు.కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు:ఈ సందర్భంగా పాశం గోపాల్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. స్వామివారి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మ, గోపాల్ రెడ్డి కుమార్తె మంద పుష్పలత, మనవరాలు సాహితీ, బావమరిది శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జాతర పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లను వారు అడిగి తెలుసుకున్నారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో సిరసనగండ్ల గిరిధామం భక్తి పారవశ్యంతో మునిగితేలుతోంది.

## అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి భారీవిరాళం



**చండూరు ఏప్రిల్ 3 (జనంసాక్షి)** చండూరు మున్సిపాలిటీలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయానికి దాతలు పెద్దమనసు చాటుకున్నారు. మొత్తం రూ.8 లక్షల విరాళాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు కోడి శ్రీనివాసులకు అందజేశారు. ఇందులో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ రూ.201116/-, నలపరాజు సతీష్ 50,116/-, భీమనపల్లి శేఖర్ 51,116/-, చందన స్టీల్ ట్రేడర్స్ (కర్నాటి వెంకటేశం, రమేష్) 1,01,116/-, గంజి యాదగిరి 51,116/-, జూలూరు ఆంజనేయులు 1,01,116/-కోడి వెంకన్న 1,00,116/-, గుర్రం బిక్షమయ్య 51,000/-, జూలూరు శ్రీనివాసులు 1,00,016/- చొప్పున ఆర్థిక సాయం అందించారు. దాతల సహకారంపై

# ఐక్య పోరాటమే ఇండ్ల స్థలాల సాధనకు మార్గం



## పాత్రికేయుల హక్కుల కోసం పోరాటం : సీనియర్ జర్నలిస్ట్ టి.ఎస్. చక్రవర్తి

**ఖమ్మం, ఏప్రిల్ 03, (జనంసాక్షి) :** అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను ఇకపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయరాదని, ఇది కేవలం కొందరి వ్యక్తిగత అవసరం కాదని, మొత్తం పాత్రికేయ వర్గ భద్రత, జీవన హక్కులకు సంబంధించిన కీలక అంశమని టిడబ్ల్యూజెఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ టి.ఎస్. చక్రవర్తి స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిరోజూ వెలుగులోకి తీసుకొచ్చే పాత్రికేయులకే కనీస గృహ భద్రత లేకపోవడం దురదృష్టకరమని, 'కలం పట్టే చేతులకు కనీస స్థలం కూడా దక్కకపోతే అది వ్యవస్థ వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనం' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశం అనేది ఒక్కో వ్యక్తి కోరిక కాదని, ఇది వృత్తి గౌరవాన్ని కాపాడే హక్కు పోరాటమని ఆయన పేర్కొన్నారు. గతంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం నిర్వహించిన పలు ఆందోళనలు, వినతిపత్రాల కార్యక్రమాలు, దీక్షలు, నిరసనల్లో తాను ప్రత్యక్షంగా పాల్గొన్నానని గుర్తు చేశారు. ఇటీవల నిర్వహించిన రిలే నిరాహార దీక్షల్లో ఒక రోజు పాల్గొని సంఘీభావం తెలిపినట్లు తెలిపారు. ఈ సమస్యపై గతంలో ధర్నాలు, బైక్ ర్యాలీ లు, అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రాలు అందజేయడం, పలువురు మంత్రులను కలిసి సమస్యను వివరించడం, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని వెల్లడించారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ నుంచి మీడియా అకాడమీ చైర్మన్ వరకు, న్యాయవర్గ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయిల నాయకుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు. 'పదవికి రాజీనామా చేశాను, పోరాటా నికి కాదు' అని స్పష్టం చేసిన టి.ఎస్. చక్రవర్తి, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తన పోరాటం చివరి వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. పలువురు సీనియర్ జర్నలిస్టులు, మేధావులు, ప్రజా సంఘాలు, ఉద్యమకారులు, విద్యార్థి సంఘాలు కూడా ఈ డిమాండ్‌కు మద్దతుగా ముందుకు వస్తున్నాయని, ఇది క్రమంగా సామాజిక న్యాయ పోరాటంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరూ వ్యక్తిగత భేదాభిప్రాయాలు, యూనియన్ వేర్పాట్లు, చిన్నచిన్న విభేదాలు అన్నీ పక్కనబెట్టి 'ఇంటి స్థలం ? జీవన హక్కు' అనే ఒకే నినాదంతో ఐక్యంగా ముందుకు రావాలని టి.ఎస్. చక్రవర్తి పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యను జర్నలిస్టులే ఒంటరిగా మోసే రోజులు పోయాయని, ఇప్పుడు సమాజం మొత్తం ఈ న్యాయమైన డిమాండ్‌కు అండగా నిలవాల్సిన సమయం వచ్చిందన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలం సాధించే వరకు ఈ ఉద్యమం ఆగదని, అవసరమైతే జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి విస్తరించేలా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పాత్రికేయుల గౌరవం, జీవన భద్రత కోసం సాగుతున్న ఈ పోరాటంలో అందరూ కలిసిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భార్య పై అనుమానం యువకుడి గొంతుకోసిన భర్త

**ఖమ్మం రూరల్,ఏప్రిల్ 3 (జనంసాక్షి):** భార్యపై అనుమానంతో ఓ వ్యక్తి మరో వ్యక్తిపై దాడి చేసి గొంతు కోసిన ఘటన ఖమ్మం రూరల్ మండలంలో కలకలం సృష్టిస్తోంది. మండలంలోని గొల్లపాడు గ్రామానికి చెందిన సంపేట శివ ట్రాక్టర్ నడపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే గ్రామానికి చెందిన ముక్కా మునేష్ తన భార్యపై అనుమానంతో గతం కొంతకాలంగా శివపై కోపం పెంచుకున్నాడు. గురువారం తల్లంపాడు వద్ద ఉన్న ఓ వెంచర్కు ట్రాక్టర్ కిరాయికి వీరిద్దరు వెళ్లారు. తిరిగి వస్తున్న సమయంలో ఆరెకోడు క్రాస్ రోడ్ సమీపంలో మునేష్. శివను అడ్డగించి కత్తితో గొంతు కోశాడు. ఈ దాడిలో శివ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన శివ అక్కడి నుంచి తప్పించుకుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వారు వెంటనే అతడిని సమీప ఆసుపత్రికి తరలించారు. దాడి అనంతరం నిందితుడు ముక్కా మునేష్ పరారీలో ఉన్నాడు.


# కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చండి

## - 9వ రోజుకు చేరిన కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ రిలే దీక్షలు



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 03 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన కోర్కెలను ఐటీసీ యాజమాన్యం తీర్చాలని... డిమాండ్లు సాధించేంతవరకు మా పోరాటం ఆగదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య, ఎండీ యాకూబ్పాషాలు డిమాండ్ చేశారు. శుక్రవారం రిలేనిరాహారదీక్షలు 9వ రోజుకు చేరుకోవడంతో దీక్షల్లో తేజావత్ నరేష్, కట్టా విశ్వేశ్వరరావు, నర్సింహారావు, ఆంబోతు సురేష్, కుందూరు వెంకటేశ్వరరెడ్డి, కాటం పాపిరెడ్డిలు పాల్గొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ 13వ వేతన ఒప్పంద కాలం గడువు పూర్తయి నాలుగు రోజులు కావస్తున్నా ఆ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, 14వ వేతన ఒప్పందాన్ని జేఏసీతో కలిసి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికుల సమస్యలపై ఐటీసీ యాజమాన్యం చొరవ చూపించాలని, చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు రామిశెట్టి లక్ష్మి, చుక్కపల్లి బాలాజీ, దాసరి ప్రశాంత్నాయుడు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు





**కామేపల్లి,ఏప్రిల్ 3 (జనం సాక్షి):** యేసుక్రీస్తు సిలువపై చేసిన మహత్యాగాన్ని స్మరించుకుంటూ ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజక వర్గం కామేపల్లి మండలంలోని పలు చర్చిలలో గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజాము నుంచే క్రైస్తవులు చర్చిలకు తరలివచ్చి ప్రార్థనలు నిర్వహించారు. కామేపల్లి మండల లోని సాతాని గూడెం కొత్త లింగాల గ్రామ పురవీధులలో సిలువ మార్గాన్ని నిర్వహిస్తూ యేసుక్రీస్తు ఎదుర్కొన్న శ్రమలను స్మరించుకున్నారు. భక్తులు ప్రార్థనలు చేస్తూ.కీర్తనలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.యేసు నామకరణ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఫాదర్ ప్రసంగిస్తూ యేసు ప్రభువు జీవితం మానవాళికి మార్గదర్శకమని పేర్కొన్నారు.ప్రేమ, కరుణ,క్షమ, సహనం, త్యాగం వంటి మహత్తర విలువలను యేసు తన జీవితం ద్వారా ప్రపంచానికి బోధించారని తెలిపారు. శత్రువులను కూడా ప్రేమించాలి,కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవాలి అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జైరామ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం

## ప్రజలు రెండు మూడు నెలలకు ఒకసారి రక్త గుండె పరీక్షలు చేయించుకోవాలి

## ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ భరత్ సింగ్

## సర్పంచ్ రమావత్ సేవా నాయక్ చొరవతో ఉచిత మెగా వైద్య శిబిరం



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చింది. ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుర్రపుతండా గ్రామంలో సర్పంచ్ రామావత్ సేవ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిర నిర్వహించారు. కొండమల్లేపల్లి జైరామ్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ వి. భరత్ సింగ్ వారి సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు వందకుపైగా గ్రామస్థులు పాల్గొని తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామస్తులకు షుగర్, బీపీ, రక్త పరీక్షలు, సాధారణ పరీక్షలు చేసిన అనంతరం వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ భరత్ సింగ్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యాలను ఎప్పటికప్పుడు చెకప్ చేసుకోవాలని ఆల్కహాల్, మత్తు పదార్థాలు, స్మోకింగ్, గుట్కా పాన్ పరాక్ లాంటి చెడు వ్యసనాల నుండి పూర్తిగా దూరంగా ఉండాలన్నారు. రెండు మూడు నెలలకు ఒకసారి గుండె, రక్త పరీక్షలు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ఉన్న పరిస్థితుల పట్ల ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. తినే ఆహార పదార్థాలపై జాగ్రత్త వహించాలన్నారు. రోడ్ల వెంట ఉన్న చిరు తినుబండారాల నుండి దూరంగా ఉండాలన్నారు. చిన్నపిల్లలకు పౌష్టికాహారంతో పాటు పూర్తిగా ఆకు కూరలు, స్వచ్ఛమైన కూరగాయలతో ఆహారం పెట్టాలన్నారు. అనంతరం సర్పంచ్ సేవ నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం చేరువ చేయాలనే ఉద్దేశంతోనే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఇలాంటి అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి వచ్చిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో గ్రామ పంచాయతీ సభ్యులు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ ఉద్యోగుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం




**ఖమ్మం, (జనంసాక్షి):** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ సెంట్రల్ యూనియన్ స్టేట్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. సంస్థ స్టేట్ ప్రెసిడెంట్ & ఫౌండర్ ఎండీ అబ్దుల్ ఫరూక్ అహ్మద్, స్టేట్ జనరల్ సెక్రటరీ సయ్యద్ నైముద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి లైబ్రరీ చైర్మన్ డాక్టర్ రియాజ్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టీజీవోస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, టీజీజేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీ ఉద్యోగులు అన్ని విభాగాల్లో ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందని, సంఘటిత శక్తితోనే సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీలో సభ్యత్వం తీసుకుని ఉద్యోగుల హక్కుల సాధనలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. సమావేశంలో ఖమ్మం జిల్లా నా-ఓ-ఖాం గౌరవ సలహాదారులు మహమ్మద్ సలీం, జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ అస్లాం ఖాన్, జనరల్ సెక్రటరీ సయ్యద్ ఏ జిల్లాని, అసోసియేట్ ప్రెసిడెంట్ యాహూ పాషా, వైస్ ప్రెసిడెంట్లు ఎం.ఏ గఫూర్, షేక్ సమద్, జాయింట్ సెక్రటరీ ఎస్.కే జానీమియా తదితరులు పాల్గొన్నారు. సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

# మధిరలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



మధిర, ఏప్రిల్ 03 (జనంసాక్షి): మధిర పట్టణంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం క్రైస్తవులు పలు చర్చిల్లో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఆర్సీఎం చర్చిలో ఉదయం నుంచే ప్రార్థనా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. యేసుక్రీస్తు శిలువ వేయబడిన రోజు గుర్తుగా విశ్వాసులు ఉపవాసం పాటిస్తూ, పట్టణంలో ప్రధాన వీధుల్లో శిలువ మార్గంను ఆచరించారు. ఈ సందర్భంగా ఆర్సీఎం చర్చి ఫాదర్ రమేష్ మాట్లాడుతూ, గుడ్ ఫ్రైడే క్రైస్తవుల జీవితంలో అత్యంత పవిత్రమైన రోజు అని తెలిపారు. యేసుక్రీస్తు మనుషుల పాపాల విమోచన కోసం తన ప్రాణాన్ని అర్పించిన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన సూచించారు. ప్రేమ, కరుణ, త్యాగం అనే విలువలను జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.సమాజంలో శాంతి, సహన భావం పెంపొందించుకోవాలని, ద్వేషాలకు తావులేకుండా జీవించాలనే సందేశాన్ని గుడ్ ఫ్రైడే ఇస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.



## పెళ్లి వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మెచ్చ

చంద్రుగొండ, ఏప్రిల్ 3(జనంసాక్షి): చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో పెళ్లి వేడుక లో భాగంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు హాజరై వధువును ఆశ్రయించారు. పత్తిపాక వెంకటేశ్వర్లు ప్రభావతి దంపతుల కుమార్తె భావన వివాహ వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నపురెడ్డిపల్లి చంద్రగొండ మండల నాయకులతో ఆత్మీయంగా మాట్లాడుతూ సమయాన్ని వెచ్చించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ తుంగారం సర్పంచ్ ప్రకాష్, మద్దుకూరు సర్పంచ్, ఉప సర్పంచ్ శ్రావణ్ నాయకు లు మేడామోహన్రావు నల్లమోతు వెంకట నారాయణ లక్ష్మణ రావు భూపతి రమేష్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# మధిర ఏటీఎంలో దొంగిలించి 40 వేలు డ్రా చేసిన మోసగాళ్లు

మధిర, ఏప్రిల్ 03 (జనంసాక్షి): మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు కి చెందిన ఒక ఇంటర్ విద్యార్థి ఏటీఎంలో డబ్బులు డ్రా చేసేందుకు మధిరలో రిలయన్స్ మార్ట్ పక్కన ఉన్న ఏటీఎం దగ్గరికి వచ్చి ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే క్రమంలో అక్కడే ఉన్న మోసగాళ్లు ఒక ఏటీఎం కార్డును కిందపడేసి మీ కార్డు కింద పడిపోయింది అంటూ వారి వద్ద ఉన్న వేరే కార్డు ఆ విద్యార్థి చేతిలో పెట్టి అసలైన కార్డుతో వారి అకౌంట్లో ఉన్న సుమారు 40 వేల రూపాయలను డ్రా చేసి మోసం చేసినట్లు బాధితులు మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇప్పటికే మధిర పట్టణంలో పలు ఏటీఎంల వద్ద ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్న క్రమంలో పోలీసులు ఏటీఎం ల వద్ద సరైన గస్తీ ఏర్పాటు చేయాలని అమాయకు లను టార్గెట్ చేసుకొని ఈ మోసగాళ్లు ఈ విధంగా దొంగతనాలు చేస్తున్నారు కాబట్టి పోలీసులు దీనిపై దృష్టి సారించాలని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలని ప్రజల కోరుతున్నారు.

# గ్యాస్ కొరకు సామాన్య ప్రజలకు అష్ట కష్టాలు..!

- రవాణా చార్జి పేరుతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు
- తనిఖీలు చేపట్టని సివిల్ సప్లై అధికారులు



పి.ఏ.పల్లి,ఏప్రిల్ 03,(జనంసాక్షి) నిత్యం ఇంటి యందు వంట వార్పు కొరకు గ్యాస్ తప్పనిసరిగా ఉండాల్సిందే. తాత, ముత్తాతల కాలంలో ఉన్న కట్టెల పొయి కాల గర్భంలో కలిసి పోయింది.నేడు వివిధ కంపెనీల యందు గ్యాస్ కొరత ఉండడంతో దీనిని ఆసరాగా చేసుకొని దేవరకొండ నియోజకవర్గంలోని సాయి తిరుమల గ్యాస్ ఏజెన్సీ,తుల్జా భవాని ఏజెన్సీ,సూర్య ప్రకాష్ ఏజెన్సీ నిర్వాహకులు సామాన్య ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని గ్యాస్ బండ కొరకు అసలు రేటు కంటే 50 నుండి 100 రూపాయలు అధికంగా తీసుకుంటున్నారని మండల వ్యాప్తంగా ప్రజలు ఆరోపిస్తున్నారు.సివిల్ సప్లై అధికారుల తనిఖీలు లేకపోవడంతో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు విచ్చలవిడిగా అధిక వసూళ్ల పేరుతో దందా చేస్తున్నారు.ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేపట్టి,సదరు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని మండల వ్యాప్తంగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణకు పునాది

### మేకల మల్లిబాబు యాదవ్



కామేపల్లి,ఏప్రిల్ 3 (జనంసాక్షి): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య చేసిన త్యాగం తెలంగాణ రాష్ట్రానికి పునాది వెలకట్టలేనిదని, ఆయన పోరాటమే నేటి తెలంగాణ రాష్ట్రానికి త్యాగం చేసిన ఘనత ఆయనకే దక్కిందని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.శుక్రవారం పండితాపురం గ్రామంలోని తన నివాస గృహం వద్ద నిర్వహించిన దొడ్డి కొమరయ్య 99వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,19 ఏళ్ల ప్రాయంలోనే నిజాం నిరంకుశత్వానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడిన దొడ్డి కొమరయ్య తన ప్రాణాలకు త్యాగం చేశారని గుర్తుచేశారు. ఆఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, రవి,వెంకయ్య, లక్ష్మీనారాయణ, మల్లికార్జున రావు. పాటిబండ్ల ప్రసాద్. నాగరాజు,బక్కయ్య నాగేంద్రబాబు, పుల్లయ్య,నరసింహ నాయక్,లక్ష్మ వీరనాగులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

### లింగగిరి గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ : బెందు వెంకటేశ్వర్లు గౌడ్



హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్ 3 (జనంసాక్షి): హుజూర్ నగర్ మండల పరిధిలో గల శ్రీనివాసపురం గ్రామంలో గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌడ కులస్తులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగగిరి గౌడ కార్మిక సంఘం ప్రెసిడెంట్ బెందు వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఎనలేని కృషి చేశారని, ఆత్మ గౌరవం కోసం వివక్ష, దురభిమానాలకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న గౌడ్ స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కడపు శ్రీనివాస్ గౌడ్, కుక్కడపు లక్ష్మయ్య గౌడ్, కుక్కడపు గోవిందు గౌడ్, మొక్క బిక్షం గౌడ్, వల్లపు దాసు ఎర్రయ్య గౌడ్, మొక్క నరసింహారావుగౌడ్, తుళ్లూరి నరసింహారావుగౌడ్, తోట వెంకటేశ్వర్లుగౌడ్, తోట యల్లేశ్వరరావు, కుక్కడపు వెంకయ్య, ఎరకల వీరనాగులుగౌడ్, ఎరకల యల్లేశ్వరరావు, బెందు విష్ణు, బెందు ఉప్పలయ్య, ఎరకల వినోద్, ఎరకల చిరంజీవి, పెండెం కనకయ్య, కుక్కడపు శౌరయ్య వల్లపుదాసు సోమేష్ , బెందు వీరబాబు, కుల పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా త్రివేణి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



ఖమ్మం, (జనంసాక్షి) : ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రైమరీ విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు పాఠశాల యాజమాన్యం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించినట్లు త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. త్రివేణి పాఠశాలలో జరిగిన 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ప్రొఫెసర్ ఎస్ ఆర్ ఎండ్ బి జి ఎన్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఫిజిక్స్ డాక్టర్ ఎస్ రాంబాబు హాజరయ్యారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ చిన్నపిల్లల మనసు ఎంతో సున్నితమైందని ఆ మనసును కష్టపెట్టకుండా మానసిక ఒత్తిడికి దూరంగా ఆడుతూ పాడుతూ నేర్చుకునే లాగా ఒత్తిడి లేని విద్యను అందించాలని సూచించారు,అంతేకాకుండా తల్లిదండ్రులు తమ విలువైన నాణ్యమైన సమయాన్ని పిల్లల కోసం కేటాయించాలని మానవ సంబంధాలు నైతిక విలువలు చిన్నప్పటి నుంచే బోధించాలని ఈ బాధ్యత ఉపాధ్యాయుల పైన తల్లిదండ్రుల పైన ఎంతో ఉందని సూచిస్తూ, పిల్లలు సైంటిఫిక్ అప్రోచ్ పెంపొందించుకోవాలని తెలియజేశారు. పిల్లల ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని వారి ప్రాముఖ్యతని వివరించారు.కేజీ విద్యను పూర్తి చేయడానికి సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెనుయేలు సంస్థ ఆధ్వర్యంలో

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



మునగాల ఏప్రిల్ 3(జనంసాక్షి): మండలంలోని పెనుయేలు సంఘాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు పెనుయేలు సంస్థ వ్యవస్థాపకులు ఆర్చి బిషప్ డా జె సుదర్శనం ఆదేశాల మేరకు శుక్రవారం తెల్లవారుజాము నుండి ఘనంగా నిర్వహించారు. మునగాలలో ఆర్చి బిషప్ డా జె సుదర్శనం, బరాఖత్ గూడెంలో బిషప్ జె జె. సామ్యూల్ సన్, మాధవరం, రేపాల, సీతానగరం గ్రామాలలో పాస్టర్ ఎం. రాజేష్, తిమ్మారెడ్డిగూడెంలో పాస్టర్ జె. సమూయేలు, తాడ్వాయి ఎం. లూకా ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే గీతాలు, యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను సంఘంలోని సంఘపెద్దలు చదివి వినిపించారు. అనంతరం ఆయా సంఘాలలో ఆ సంఘకాపరుల ద్వారా గుడ్ ఫ్రైడే సందేశం అందించారు. ప్రపంచ శాంతి కోసం క్రైస్తవులంతా కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల సంఘపెద్దలు కె. రాజు, కరుణ, మాధవి, సువార్తమ్మ, అబ్రహాం, విజయమ్మ, మరియమ్మ, యిర్మియా, విక్టోరియమ్మ, జెకర్య, తబిత, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నెరవేరని హామీలు.. రేవంత్ ప్రభుత్వంపై పోరాటనికి సిద్ధం!

## పేదలకు, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీల అమలు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీయండి : బుర్రి ప్రసాద్ పిలుపు




**భువనగిరి,ఏప్రిల్ 03 (జనంసాక్షి)**
భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయల కోసం, మహిళలకు నెల నెల 2500 రూపాయల కోసం, ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఎమ్మెల్యేలను, మంత్రులను, కాంగ్రెస్ నాయకులను గ్రామ గ్రామాన ప్రజలు, వ్యవసాయ కూలీలు నిలదీయాలని, ప్రశ్నించాలని అఖిల భారతీయులు వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ పిలుపునిచ్చారు.

భువనగిరిలోని సుందరయ్య భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసి కేరళ రాష్ట్రంలో కూడా ప్రజలను కాంగ్రెస్ తరపున మోసం చేయడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రికి రాష్ట్రంలో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా ఇతర రాష్ట్రాల్లో తప్పుడు ప్రచారం చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రసాద్ ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పెళ్లయిన ఆడపిల్లలకు తులం బంగారం, దళితులకు అంబేద్కర్ పథకం, పెన్షన్లు పెంచుట , నిరుద్యోగ భృతి, ఏ ఒక్క హామీ అన్న అమలు చేసావా అని ప్రశ్నించారు. అమలు చేయకుండా తప్పుడు ప్రచారం చేస్తే ముఖ్యమంత్రి స్థాయికి తగునా అని అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలను మాట్లాడి నీవు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని సూచించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పేదలు సాగు చేసుకుంటున్న భూములకు నేటికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఏడు ఎనిమిది మండలాలలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి పేదలకు సాగుభూమి, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంఘం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, జిల్లా సహాయ కార్యదర్శిలు సిరిపంగి స్వామి, గుంటోజి శ్రీనివాస్ చారి, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, బొడ్డు కిషన్, కొండపురం యాదగిరి, మానే సాలయ్య, బొల్లెపల్లి కిషన్, పద్మ, బాలరాజు, ముకుంద, హనుమంతు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కృపా ప్రార్థన మందిరంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**చండూరు, ఏప్రిల్ 3 (జనంసాక్షి)**
గుడ్ ఫ్రైడే సందర్భంగా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని కృపా ప్రార్థన మందిరం లో క్రైస్తవులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ జాన్ మనోహర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు మానవాళి రక్షణ కొరకు భూమిపై జీవించి, చివరికి సిలువపై మరణించి పాప విమోచనకు మార్గం చూపాడని వివరించారు. యేసును సొంత రక్షకుడిగా అంగీకరించి పాపాలను విడిచిపెట్టడం ద్వారా రక్షణ లభిస్తుందని తెలిపారు. క్రైస్తవులు మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉపవాసం ఉండి ఆరాధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# బరాఖత్ గూడెంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**మునగాల, ఏప్రిల్ 3(జనంసాక్షి):**
మునగాల మండలం బరాఖత్ గూడెం హైస్కూల్ లో శుక్రవారం 2003-04 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత 23 ఏళ్ల క్రితం పాఠశాలలో తాము చదువుకున్న కాలం నాటి విషయాలను గుర్తు చేసుకొని ఆనందోత్సవాలతో గడిపారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు గోళ్ళ మూడి అప్పారావు, విజయలక్ష్మి, చుండూరు ప్రసాదరావు, గంగయ్య, హమీద్, కెవి, వీరారెడ్డి, రాధ రాణి, పద్మావతి, కవిత, నాగిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తమ బ్యాచ్ లో ఇబ్బందుల్లో ఉన్న స్నేహితులకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మొలుగురు సైదులు, ధారా పుల్లారావు, గోదాటి రాజేష్, ఉపేందర్, లింగరాజు, మోడే శ్రీనివాస్ రావు, బాల సైదా, సునీత, అప్సర్, ఈశ్వరమ్మ, సలీమా, సైదులు, బొడ్డు కృష్ణా, మధు, నాగమణి, నాగేంద్ర ఉన్నారు.





# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

## క్రీస్తు త్యాగం మానవాళికి ఆదర్శం దైవసేవకులు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 03(జనం సాక్షి):**
నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు మండల కేంద్రంతో పాటు కుక్కడం, కల్వల పాలెం,పాములపాడు, ఇందుగుల,కన్నెకల్ తదితర గ్రామాల్లోని చర్చిలు విశ్వాసులతో కిక్కిరిసిపోయాయి లోక రక్షణ కోసం, మానవాళి పాప విమోచన కోసం యేసుక్రీస్తు సిలువపై చేసిన ప్రాణ త్యాగాన్ని స్మరిస్తూ ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు.కుక్కడం తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌లో ప్రత్యేక ఆరాధనకుక్కడం గ్రామంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో జరిగిన ఆరాధనలో దైవసేవకులు ప్రభువరం చిట్యాల, సీనియర్ పాస్టర్ జాకబ్ ముఖ్య సందేశాన్ని అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభువైన యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు ప్రేమకు, క్షమాపణకు నిదర్శనమని పేర్కొన్నారు శత్రువులను సైతం క్షమించమన్న క్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, ఆయన చూపిన త్యాగ నిరతిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో క్రీస్తు శ్రమలను స్మరిస్తూ భక్తి పాటలు పాడారు అనంతరం ప్రపంచ శాంతి కోసం, గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ ఆరాధన కార్యక్రమాల్లో సంఘ పెద్దలు, క్రైస్తవ సోదర సోదరీమణులు, యువతీ యువకులు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# శ్లోక స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రోడ్డులో గల శ్లోక స్కూల్ లో గురువారం రాత్రి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్లోక స్కూల్ చైర్మన్ మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని అన్నారు.తల్లిదండ్రులు,పెద్దలు, ఉపాధ్యాయులు చెప్పే సలహాలు, సూచనలను పాటించాలన్నారు.జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.స్కూల్ గ్రాడ్యుయేషన్ డే అనేది విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచించే వేడుక అని అన్నారు.అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



